విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

సబ్ కలెక్టర్ తనిఖీలు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ స్పందనలో వచ్చిన ఫిర్యాదులను స్వయంగా తెలుసుకు నేందుకు వేములపల్లి, మఠంగూడెం, అయ్యపరాజు గూడెంలలో పర్య టించారు. వేములపల్లిలో రహదారి ప్రక్కన ఉన్న ఆక్రమణలను పరిశీ లించారు. ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చి తొలగిస్తా మన్నారు. అయ్యపరాజు గూడెంలో ఒక బాధితుడు

పాస్‌బుక్‌లో తప్పు నెంబరు పడటంపై ఇచ్చిన ఫిర్యాదును తెలుసుకున్నారు. ఈ నెంబర్లను దస్తావేజులో మార్పులు చేసుకోవాలని సబ్ కలెక్టర్ తెలిపారు. మఠంగూడెం వీఆర్వోగా పనిచేసి మృతి చెందిన తన తండ్రికి ప్రభుత్వం నుంచి బకాయిలు రావాల్సి ఉందని ఫిర్యాదు చేయగా, దీనిపై పరిశీలించిన సబ్ కలెక్టర్ సాంకేతిక లోపం వల్ల బకాయిలు పెండింగు పడ్డాయని, వీటిని త్వరలో సరిచేసి బకాయిలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సబ్ కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ ఆర్.వి.మురళీ కృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము - పెదపాలపర్రు
బహిరంగ ప్రకటన తేది:28-03-2023

ముదినేపల్లి మండలం, పెదపాలపర్రు గ్రామపంచాయతీ ఏరియాలో ఈక్రింది తెలిపిన పనులు కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై చేయుటకు 4 గురు వ్యక్తులను డి.01.04.2023 నుండి 31.03.2024 వరకు పనులు చేయుటకు పెదపాలపర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు డి.31-03-2023న శుక్రవారం సాయంత్రం గం.4.00ల వరకు టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు పెదపాలపర్రు పంచాయతీ కార్యదర్శిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం గం.5.00లకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. షెడ్యూల్ దాఖలా టెండరు ధరావత్తు చెల్లించి రసీదు పొంది, సదరు రసీదు టెండరుకు జతచేసి టెండర్ దాఖలు చేయవలెను. వివరములకు ఆఫీసు పని వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	చెల్లించవలసిన ధరావత్తు
1	గ్రామ పంచాయతీ ఏరియాలోని 1 మంచినీటి సరఫరా చేయుటకు 1 వ్యక్తి పారిశుద్ధ్యం నిర్వహణ (మొత్తం-03)	1000/-
2	గ్రామ పంచాయతీ వీధి దీపాల నిర్వహణ కొరకు 1 వ్యక్తి	
3	గ్రామ పంచాయతీ కార్యాలయమునకు స్వీపర్ 1 వ్యక్తి	

గంటా రాకేష్ కుమార్
సర్పంచ్, పెదపాలపర్రు

షెనాజ్
కార్యదర్శి, పెదపాలపర్రు

గ్రామ పంచాయితీ కార్యాలయము - అచ్యుతాపురం
టెండరు ప్రకటన

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం, అచ్యుతాపురం గ్రామ పంచాయితీకి 2023-24 సం॥మునకు అనగా 01-04-2023 నుండి 31-3-2024 వరకు గల కాలమునకు ఈ దిగువ ఉదహరించిన పనులు, సామాగ్రి సప్లయి నిమిత్తం డి.28-3-2023 ఉదయం గం॥10.30ని॥ల నుండి మధ్యాహ్నం 1గం॥ వరకు టెండరు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం.2.30ని॥లకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక అధికారం ఇవ్వబడిన వారిచేగాని టెండర్లు తీయబడును. ఈ దిగువ షెడ్యూలునందు చూపబడిన విధంగా ఒక్కొక్క పోస్టునకు టెండర్లు దాఖలు చేయవలెను. షెడ్యూలునందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రసీదు జతపర్చవలెను. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు
1.	పారిశుద్ధ్య పనులు (స్వీపర్లు) 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
2.	మంచినీటి మోటార్ ఆపరేటర్స్ 01-04-2023 నుండి 31-3-2024 వరకు	2	రూ.100/-
3.	ఎలక్ట్రీషియన్లు 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
4.	ప్రజారోగ్య సామాగ్రి విడి భాగములు 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
5.	వాటర్ వర్క్ సామాన్లు విడి భాగములు 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
6.	ఎలక్ట్రికల్ విడి భాగములు 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
7.	గ్రీన్ అంబాసిడర్ 01-04-2023 నుండి 31-3-2024 వరకు	2	రూ.100/-

జిల్లా పంచాయతి అధికారి ఏలూరు వారి ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

సం/- సి.హెచ్. సత్యనారాయణ
కార్యదర్శి, అచ్యుతాపురం

గ్రామ పంచాయితీ కార్యాలయము - బోడిగూడెం
టెండరు ప్రకటన

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం, బోడిగూడెం గ్రామ పంచాయితీకి 2023-24 సం॥మునకు అనగా 01-04-2023 నుండి 31-3-2024 వరకు గల కాలమునకు ఈ దిగువ ఉదహరించిన పనులు, సామాగ్రి సప్లయి నిమిత్తం డి.28-3-2023 ఉదయం గం॥10.30ని॥ల నుండి మధ్యాహ్నం 1గం॥ వరకు టెండరు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం.2.30ని॥లకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక అధికారం ఇవ్వబడిన వారిచేగాని టెండర్లు తీయబడును. ఈ దిగువ షెడ్యూలునందు చూపబడిన విధంగా ఒక్కొక్క పోస్టునకు టెండర్లు దాఖలు చేయవలెను. షెడ్యూలునందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రసీదు జతపర్చవలెను. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు
1.	పారిశుద్ధ్య పనులు (స్వీపర్లు) 01-04-2023 నుండి 31-3-2024 వరకు	4	రూ.100/-
2.	మంచినీటి మోటార్ ఆపరేటర్స్ 01-04-2023 నుండి 31-3-2024 వరకు	3	రూ.100/-
3.	ఎలక్ట్రీషియన్లు 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
4.	వీధిలైట్లు విడిభాగములు మరియు ఫిక్షర్లు 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
5.	పారిశుద్ధ్య సామాన్లు 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
6.	మంచినీటి సరఫరా సామాన్లు 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-
7.	కార్యాలయపు స్టేషనరీ 01-04-2023 నుండి 31-3-2024 వరకు	1	రూ.100/-

జిల్లా పంచాయతి అధికారి ఏలూరు వారి ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

సం/- సి.హెచ్. సత్యనారాయణ
కార్యదర్శి, బోడిగూడెం

పోలవరం ప్రాజెక్టు యథావిధిగా నిర్మించాలి

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు : పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదించకుండా యథావిధిగా నిర్మించే వరకు పోరు ఆగదని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా నిర్మాణం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా రెండో రోజు సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తుందని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పూర్తిగా పరిష్కారం చేసి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలకు మేలు చేసే పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు వలన సాగునీరు, తాగునీరు, అందడం వలన రాష్ట్రం సస్య శ్యామలంగా మారుతుంద న్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము, మైసాక్షి వెంకటాచారి, సన్నేపల్లి సాయిబాబు, జమ్మి శ్రీను, కారం ధారయ్య, బత్తుల వెంకటేశ్వర రావు తదితరులు ప్రసంగించారు. ఈ సామూహిక దీక్షలలో జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,జిల్లా కౌన్సిల్ సభ్యులు రమణ రాజు, చాట్ల పుల్లారావు,మావూరి విజయ, ఉప్పులూరి లక్ష్మి, భవాని, కే సుధారాణి, పోలా భాస్కర్, గేదెల నాగేశ్వరరావు, బుగ్గల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో : బహుళార్థ సాధక ప్రాజెక్టు, రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే ఒనగూరే ప్రయోజనం శూన్యమని, తొలుత డిజైన్ చేసిన విధంగా 150 అడుగుల ఎత్తుతో నిర్మించాలని, నిర్వాసితు లందరికీ పరిహారం, శాశ్వత పునరావాసం కల్పించాలని సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా నిర్మించాలని సీపీఐ ఇచ్చిన రాష్ట్ర పిలుపులో భాగంగా రెండో రోజు మంగళవారం భీమవరంలో జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు. దీక్షలు నుద్దేశించి భీమారావు మాట్లాడుతూ 24 లక్షల ఎకరాల సాగుభూమికి స్థిరీకరణ, 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, విశాఖ, రాయల సీమలకు తాగునీరు, సాగునీరు అందించే బహుళ ప్రయోజనాల ఇమిడి వున్న ప్రాజెక్టు ఎత్తు తగ్గించరాదని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరదలు,తుఫానులు నుంచి పంట ముప్పు నివారణ అనేక ప్రయోజనాలు ఇమిడి వున్న ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే అది బ్యారేజి అవుతుంది తప్ప బహుళార్ధక ప్రాజెక్టు కాదని పూర్తి ప్రయోజనాలు సిద్ధించవని ఆయన గుర్తు చేశారు. దీక్షలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, కళింగ లక్ష్మణరావు, సికిలే పుష్పకుమారి, నెక్కంటి క్రాంతి కుమార్, జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్, గంజి రాజు, కిలారి మల్లేశ్వరరావు, ఎం.లక్ష్మిపతి, బి.లక్ష్మీనారా యణ, వంక అప్పారావు, కొణతాల నాగరాజు, దిద్దే నాగేశ్వరరావు, సిహెచ్.సుందర్, పి.రాం ప్రసాద్, యనమదుర్తి నాగేశ్వరరావు, అల్లం రాము, వద్దాది మేరీ, టి.గంగాభవాని, ఎం.విజయలక్ష్మి, రావూరి బేబి,పతివాడ గణపతి, తమరాని శ్రీనివాస్, కామన వెంకటేశ్వరరావు, దొమ్మేటి నాగరాజు, కొడవర్తి రమేష్, గెద్దా నరశింహారాజు, రెల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

మహాజన సభ గందరగోళం

- బాదంపూడి సొసైటీకి తాళాలు వేసిన రైతులు
- సొసైటీ వద్ద రైతుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం బాదంపూడి సొసైటీ వద్ద మంగళవారం రైతులు ఆందోళన చేసి సొసైటీకి రైతులు తాళాలు వేసి రిలే నిరా హార దీక్ష ప్రారంభించారు. తీసుకున్న రుణాలకు అసలు వడ్డీ చెల్లించినా చెల్లించ లేదంటూ మాకు నోటీసులు

ఇచ్చారని రైతులు సొసైటీ వద్ద అధికారులను నిలదీశారు. మహాజన సభ వద్దకు పెద్ద ఎత్తున రైతులు తరలి వచ్చారు. బాదంపూడి విశాల సహకార సంఘం నగదు గోల్ మాల్ జరిగి ఏడాదైన తమకు న్యాయం చేయలేదని రైతులు మంగళవారం సొసైటీ వద్ద ఆందోళన దిగారు. జరిగిన మహాజనసభ అరుపులు కేకలతో గందరగోళంగా జరిగింది.మాకు అన్యాయం జరిగితే ఒకరు కూడా పట్టించుకోలేదని, మహాజన సభలో మా సమస్యను వివరించడానికి వస్తే ఇక్కడకు చేబ్రోలు పోలీసులు, సచివాలయం నుంచి మహిళా పోలీసులు రావటం ఏమిటని రైతులు సభలో ప్రశ్నల వర్షం కురిపించారు. రైతులు తీసుకున్న రుణాలు తిరిగి సొసైటీకి చెల్లించిన సుమారు రూ.2 కోట్ల 60 లక్షలు ను సొసైటీ కార్యదర్శి వేణుగోపాల్ తో పాటు మరో ఇద్దరు సిబ్బంది గోల్ మాల్ చేశారు. దీంతో సుమారు 250 మంది రైతులు రుణాలు చెల్లించలేదని సొసైటీ వారు నోటీసులు ఇవ్వడంతో అసలు విషయం బయటపడింది. ఏడాది దాటిన న్యాయం జరగలేదంటూ రైతులు సొసైటీకి తాళాలు వేశారు. ఆ తాళాలను సొసైటీ చైర్మన్ మల్లారెడ్డి శేషగిరి రావు కి అందజేశారు. సొసైటీ వలన నష్టపోయిన రైతులందరూ సొసైటీ వద్ద భోజనాలు చేసి అనంతరం సుమారు 35 మంది పైనే రైతులు రిలే నిరాహార దీక్షలు చేశారు. కార్యక్రమానికి దుబాయ్ వెంకటేశ్వరరావు (వంకిన) నాయకత్వం వహించారు.

రైతులకు న్యాయం చేస్తాం: సొసైటీ చైర్మన్ శేషగిరిరావు :సొసైటీలో రైతులు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించినా రుణాలు చెల్లించలేదని నోటీసులు రావడం చాలా బాధాకరమని, వారికి న్యాయం జరిగే వరకూ తాను కృషి చేస్తానని బాదంపూడి సొసైటీ చైర్మన్ మల్లారెడ్డి శేషగిరిరావు అన్నారు. ఆయనతో పాటు సొసైటీ డైరెక్టర్ రత్తయ్య, రాంబాబులు విలేకరులతో మాట్లాడారు. సొసైటీ కార్యదర్శి, సిబ్బందిపై నమ్మకంగా ఉన్నాం, ఇలా చేస్తారని మేము అనుకోలేదని వారు అన్నారు.

అధికార పార్టీలో భగ్గుమన్న విభేదాలు

- పార్టీలో నెలకొన్న భేదాభిప్రాయాలను చూసి అవాక్కయిన మహిళలు
- ఆసరా చెక్కుల పంపిణీలో బహిర్గతమైన వర్గపోరు

విశాలాంధ్ర - లింగపాలెం : చింతలపూడి నియోజకవర్గంలోని అధికార పార్టీలో నెలకొన్న విభేదాలు లింగపాలెంలో మంగళవారం జరిగిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భగ్గుమన్నాయి. ఇప్పటివరకు అంతర్గతంగా సాగుతున్న అసమ్మతి బహిర్గతమవ్వటం తీవ్ర చర్చనీయాంశమైంది. అధికార పార్టీలో బహిరంగంగా తలెత్తిన విభేదం వేల మంది మహిళా సభ్యుల ముందు నెలకొనటంతో వీరంతా అవాక్కయ్యారు. ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య నాయకులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించకపోవటం, పలువురిని ఆహ్వానించకపోవటంపై వీరంతా అసంతృప్తితో సభావేదికకు దూరంగా ఉన్నారు. ప్రోటోకాల్ ప్రకారం తనకు అమర్యద చేశారంటూ ప్రశ్నిస్తూ చింతలపూడి మార్కెట్ కమిటీ చైర్మన్ జానకీరెడ్డి సమావేశం నుంచి వెళ్ళిపోయారు. లింగపాలెం వైసీపీ మండల అధ్యక్షుడు కొఠారు మోహన్‌ను వేదికపైకి ఆహ్వానించలేదు. సమావేశానికి ఒక తెలుగుదేశం సర్పంచ్‌ని ఆహ్వానించారు. వైసీపీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలను కొందరిని ఆహ్వానించలేదు. శింగగూడెం సర్పంచ్ అంటూ లింగపాలెం సర్పంచ్‌ని ఆహ్వానించారు. శింగగూడెం సర్పంచ్‌ని మాత్రం ఆహ్వానించలేదు. ఈ పరిణామాలపై జడ్పీటీసి హరినాథ్‌రాజు అసంతృప్తితో ఆహ్వానించే పద్ధతిని విమర్శిస్తూ వేదికపై నుంచి వచ్చేశారు. ఈ పరిణామాలు అధికార పార్టీలోని అసమ్మతికి ఆజ్యం పోశాయంటూ ఈ పార్టీ నాయకులు కొందరు బాహాటంగా విమర్శించారు. సభా కార్యక్రమం అనంతరం అసంతృప్తితో ఉన్న కొందరు నాయకులు ఒక ప్రాంతంలో సమావేశం నిర్వహించి చర్చించుకున్నారు. జరిగిన పరిణామాలు, భవిష్యత్తులో అసంతృప్తులు లేకుండా అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై అధికార పార్టీలో చర్చ సాగుతోంది.

మనస్తాపంతో ఆత్మహత్య

విశాలాంధ్ర - లింగపాలెం : పాచ్చానగరంలో తుమ్మలపల్లి ప్రసాద్(40) ఆత్మహత్య చేసుకున్నాడు. పురుగు మందు తాగిన ఇతన్ని చింతలపూడి ప్రభుత్వా సుపత్రికి తీసుకువెళ్ళి వైద్యం చేస్తుండగా మృతి చెందా డని స్థానికులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్యకు అక్రమ సంబం ధం ఉండటంతో మన స్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ధర్మాజీగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి శవపంచనామా చేసి పోస్టుమార్టం నిర్వహించారు.

ఒరిజినల్ పాసుపోర్టు పోయినది

తవిటిక మంగ, W/o. తవిటిక శ్రీనివాస్, డో.నెం: 3-89/1రు, నెల్లివారిపేట, కరుగోరుమిల్లి (గ్రా), ఆచంట (మం), ప॥గో॥ జిల్లా., నేను ది. 15-10-2022వ తేదీన నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు నెం: S7086245ను కవరులో పెట్టుకుని మా స్వగ్రామం కరుగోరుమిల్లి నుండి ఆటోలో ఆచంట వెళ్తుండగా మార్గమధ్యంలో పోయినది నేను గమనించలేదు. ఆచంట సెంటరులో ఆటో దిగాక కవరులోని నా ఒరిజినల్ పాసుపోర్టు పోయినట్లు గుర్తించాను. ఆచంటలోనూ మార్గమధ్యంలో ఎంత వెదికినా నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు దొరకలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు దొరకలేదు. నా ఒరిజినల్ పాసుపోర్టు దొరికిన వారు క్రింద అడ్రసులో అందచేయ ప్రార్థన.

తవిటిక మంగ, W/o. తవిటిక శ్రీనివాస్,
డో.నెం: 3-89/1రు, నెల్లివారిపేట,
కరుగోరుమిల్లి (గ్రా), ఆచంట (మం),
ప॥గో॥జిల్లా., సెల్ : 9346336246

రోడ్డు విస్తరణ పేరుతో గృహాల తొలగింపు దారుణం

విశాలాంధ్ర -భీమవరం: లంకపేటలో గరగపర్రు రోడ్డు విస్తరణ పేరుతో సుమారు వందమంది పేద కుటుంబాలకు చెందిన గృహాలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రొక్లయినర్లతో అర్థాంతరంగా తొలగించిన తీరు దారుణమని, అధికారులు అత్యంత దౌర్జన్యంగా

ప్రొక్లయినర్లు, జెసిబిలతో ఇళ్లు తొలగించి యుద్ధ ప్రాతిపదికన వారి సామాన్లు ట్రాక్టర్లపై తరలించిన తీరును ఖండిస్తున్నామని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గరగపర్రు రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కూల్చివేస్తున్న ప్రాంతానికి పార్టీ శ్రేణులతో కలసి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు తొలగించొద్దని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన స్టే ఉత్తర్వులు సైతం ఖాతరు చేయకుండా తెల్లవారుజామునే వందలాది మంది అధికారులు, పోలీసులు చేరుకుని కనీసం ఒక పూట కూడా సమయం ఇవ్వకుండా,రెండు గంటల్లో ఖాళీ చేయాలంటూ పేదల ఇళ్లు కూల్చేయడం దారుణమన్నారు. సొంత గృహాల వారికి ప్రత్యామ్నాయంగా టిడ్కో గృహాలు కేటాయించా మంటున్న అధికారులు చిరు వ్యాపారులు, అద్దెకుంటున్న వారికి ఎటువంటి ప్రత్యామ్నాయం చూపకపోవడం బాధాకరమని వారికి కూడా ప్రత్యామ్నాయం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్ మాట్లాడుతూ కోర్టు స్టే ఉన్నా ఇళ్లు తొలగించడం న్యాయ వ్యవస్థను అవమానించడమేనన్నారు. పేదలకు ఇళ్ళస్థలాల నిమిత్తం నాలుగైదు ఎకరాలు భూమి కొనుగోలు చేసి ప్రత్యామ్నాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదే ప్రాంతంలో చాలా ఏళ్లుగా ఉంటున్న చిరు వ్యాపారులు, అద్దెకు ఉంటున్న వారికి కూడా ప్రత్యామ్నాయం చూపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

గంగిశెట్టి మృతికి సంతాపం

విశాలాంధ్ర-కామవరపుకోట : పశ్చిమగోదావరి జిల్లాలో తొలితరం కమ్యూనిస్టు యోధుల్లో ఒకరైన సిపిఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు కడలి గంగిశెట్టి మృతికి సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు సంతాపం తెలిపారు. 95సంవత్సరాల్లో కూడా పార్టీ కార్యక్రమాల్లో గీత కార్మిక ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన పార్టీ మహాసభల్లో చర్చల్లో పాల్గొని పార్టీ శ్రేణులు అమూల్యమైన సందేశం ఇచ్చే వారని అన్నారు. పార్టీ నిషేధ సమయంలో పోలీసుల నిర్బంధాలకు సైతం లెక్కచేయకుండా అంకితభావంతో పని చేశారని గంగిశెట్టి మృతికి ఏపీ ప్రజానాట్యమండలి పశ్చిమగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు సబ్బి కనకారావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కే బుచ్చిబాబు, జి సత్యనారాయణ, చలమల శ్రీనివాసరావు, ఎం దుర్గారావు తదితరులు సంతాపం తెలిపారు.

అటవీ అధికారులపై గ్రామస్తుల దాడి

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలోని అల్లంచర్ల కొత్తగూడెం అటవీ భూముల్లో సర్వే చేపట్టిన ఫారెస్ట్ అధికారులపై గ్రామస్థులు దాడి చేసి కుర్చీలు, టేబుల్ ధ్వంసం చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ ఘటన పై ఫారెస్ట్ అధికారులు తెలిపిన

వివరాల ప్రకారం అల్లంచర్ల అటవీ భూములను కొలతలు చేపట్టడానికి ఏలూరు జిల్లా సర్వే అధికారి మహర్షి బాబు జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కార్యాలయం అధికారి, ఇతర అధికారులతో ఫారెస్టు రేంజర్ అధికారి ఎస్ వి కె కుమార్‌వారి సిబ్బందితో చర్యలు చేపట్టారు. దీంతో గ్రామానికి చెందిన కొందరు రెండు వర్గాలుగా విడిపోయి గొడవపడ్డారు. ఆ గొడవలో ఫారెస్ట్ అధికారుల పై దాడి చేశారని కుర్చీలు, టేబుల్ ధ్వంసం చేసి టెంట్ లు కూల్చేశారని సర్వే నిర్వహించవద్దని హెచ్చరించినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. దాడి చేసిన వారిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెంలో జరిగిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలీజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో లింగపాలెం మండలంలోని 1308 మహిళా సంఘాలలో ఉన్న 13 వేల 080 మంది సభ్యులకు రూ. 13.78 కోట్లను ఎమ్మెల్యే

అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఆదర్శవంతంగా అభివృద్ధి సాధించాలనేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ లక్ష్యంతోనే మహిళలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిళలకు శీమంతాలు నిర్వహించారు. అనంతరం మండలానికి ఇచ్చిన 104 మొబైల్ రెండో వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను మహిళలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర-ఆకివీడు: రీసర్వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసి మంచి ఫలితాలు సాంధించాలని, ఎక్కడ ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఇంటర్ మీడియట్ ఓపెన్ స్కూలు పరీక్షలు నిర్వ హించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. మంగళ వారం ఆకివీడు మండలం

తరటావ రీ సర్వే పనులను, ఆకివీడు కార్తికేయ జూనియర్ కాలేజి ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లు, చెక్ పాయింట్లను కచ్చితంగా గుర్తించి పనులు వేగవంతం చేయాలన్నారు.రీ సర్వే పనులు వెనుకబడి ఉన్నాయని కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. సర్వే లో భాగంగా ప్రతి అంగుళం ప్రభుత్వ భూమిని గుర్తించి రికార్డు చేయడం జరుగు తుందని, ప్రతి రైతు జిరాయితీ భూమిని పక్కాగా సర్వే నిర్వహించి రికార్డులు తయారు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆకివీడు కార్తికేయ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వ హణలో ఎటువంటి లోపాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాల న్నారు. జిల్లా కలెక్టరు వెంట తహశీల్దారు యన్. వేంకటేశ్వర రావు, ఎంపీడీవో శ్రీకర్, సర్వేయరు ,సచివాలయ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్ట అమలుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ, పీఎన్‌డీటీ) చట్టం పటిష్ట అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంక టేష్ అధికారులను ఆదేశిం చారు. మంగళవారం కలెక్టరేట్ గౌతమీ సమావేశం మందిరంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశం

జరిగింది. జిల్లాలో చట్టం అమలు తీరుపై సమావేశంలో చర్చించారు. స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితర అంశాలను అధికారులతో సమీక్ష చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ డివిజన్ స్థాయి ప్రోగ్రామ్, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పరిధిలోని లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్, పోలీస్ శాఖ, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ తనిఖీలు అధికంగా చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ డి. ఆశ, డి సి హెచ్ ఎస్ ఏ వి ఆర్ మోహన్, అడిషనల్ ఎస్పీ (ఎస్బీ) ఎన్. సూర్యచంద్రరావు, ఐసిడిఎస్ పిడి పద్మావతి, జిల్లా బాలల సంరక్షణ అధికారిని సూర్య చక్రవేణి, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇంటివద్దనే వైద్యసేవలు

విశాలాంధ్ర -కైకలూరు : ప్రజలకు ఇంటివద్దనే వైద్యసేవలు అందించే ప్రక్రియను మరింత వేగవంతం చేసే క్రమంలో ప్రభుత్వం ఒక్కొక్క పిహెచ్ సి పరిధిలో ఒక్కో 104 వాహనాన్ని అందుబాటులోకి తేవడం సంతోషకరమైన విష యం అని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొ న్నారు. కైకలూరు సిహెచ్‌సి వద్ద నూతనంగా కైకలూరు నియోజక

వర్గానికి ప్రభుత్వం కేటాయించిన మూడు 104 వాహనాలకు ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి వైద్య పరీక్షలు చేయించుకుని జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలందరికి వైద్యం అందుబాటులో ఉండాలనే మంచి ఉదేశ్యంతో జగనన్న తీసుకున్న నిర్ణయం ఈ వాహనాల పెంపు అన్నారు. కైకలూరు నియోజకవర్గ పరిధిలో ప్రతి సచివాలయం దగ్గర ఈ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అనంతరం ప్రపంచ ఓరల్ హెల్త్ డే సందర్భంగా జరిపిన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్,సర్పంచ్ డీ ఎం నవరత్న కుమారి, మండల వైకాపా అధ్యక్షులు భట్రాజు శివాజీ, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు దూలం వీర శ్యామ్ ఫణికుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంబాబు,వైద్యులు డాక్టర్‌శివశంకర్, డాక్టర్ హేమలత, ఆరోగ్య కేంద్ర సిబ్బంది,ఏ ఎన్ ఎం లు, ఆశవర్కర్స్,104 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో పేదల గృహాలు తొలగింపు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పట్టణ అభివృద్ధి పేరుతో పేదల గృహాలను మున్సిపల్, సచివాలయ, పోలీసు అధికారులు మంగళవారం ఉదయం నుంచి తొలగింపు చర్యలు చేపట్టారు. సుమారు 70 సంవత్సరాలుగా గరగపర్రు రోడ్డు విజయలక్ష్మి థియేటర్ వద్ద సుమారు యాభై కుటుంబాల పేదలు గృహాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. వీరికి గతంలోఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్ ఇచ్చారు. పట్టించుకోని అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో గృహాల నిర్వాహకులు దిక్కు తోచని



స్థితిలో ఇళ్లలో ఉన్న సామాగ్రి రోడ్డు పైన వేసుకుని ఆందోళన చేస్తున్నారు. రోడ్డుకు ఇరు వైపులా తొలగించకుండా ఒక్క వైపే తొలగించటం పట్ల విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.

31న మన్యం బంద్ జయప్రదం చేయండి

- షెడ్యూల్ తెగల్లో బిసి కులాలను చేర్చడం చారిత్రాత్మక తప్పిదం
- ఆదివాసి గిరిజన సమాఖ్య మండల అధ్యక్షుడు వరసా పాపారావు

విశాలాంధ్ర - కుక్కునూరు: ముఖ్యమంత్రి జగన్ బోయ వాల్మీకిలను ఎస్‌టి జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని ఆదివాసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆదివాసి గిరిజన సమాఖ్య కుక్కునూరు మండల అధ్యక్షుడు వరసా పాపారావు అన్నారు. అసెంబ్లీలో ఈ తీర్మానాన్ని జగన్ ప్రకటిస్తుంటే ఎస్‌టి రిజర్వేషన్‌తో గెలిచి అసెంబ్లీలో కూర్చున్న ఏడుగురు ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలు చోద్యం చూస్తున్నారంటూ ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఈ నెల 31వ తేదీ జరిగే రాష్ట్ర మన్యం బంద్ ను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40

లక్షలపై జనాభా కలిగిన బోయ, వాల్మీకి (బిసికి చెందిన) కులాలను ఎస్టీ (షెడ్యూల్ తెగల) జాబితాలో చేర్చడం ద్వారా తమ జాతికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన అసెంబ్లీ స్థానాలు సంపూర్ణంగా వైసీపీకి కట్టబెట్టినందుకు జగన్ ఆదివాసీలకు తగిన శాస్తి చేశారన్నారు.

కంటి సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ఉండి: కంటి చూపు సమస్యలతో బాధపడే నిరుపేదలకు పరిష్కారం చూపించడమే వైయస్సార్ కంటి వెలుగు పథకం లక్ష్యమని ఉండి మండలం ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామ సర్పంచ్ సూరవరపు కనకదుర్గ వెంకటాచార్యులు అన్నారు. మంగళ వారం ఎన్ ఆర్ పి అగ్రహారం విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఏర్పాటు చేసిన వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు మాట్లాడుతూ వైయస్సార్ కంటి

వెలుగు కార్యక్రమంలో సుమారు 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 20 మందికి కళ్ళజోళ్ళు, 20 మందికి ఆపరేషన్లు అవసరం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మున్నలూరి సువర్ణ లక్ష్మి శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, డాక్టర్ సునీల్, విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా మండల అభివృద్ధి

విశాలాంధ్ర-టి నరసాపురం : మండలాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దారబోయిన లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అధికారులు అంకిత భావంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా పరిషత్ నుంచి రోడ్లు అభివృద్ధికి రెండు కోట్లు నిధులు మంజూరు చేయించినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె వి సుబ్బారావు,మండల అభివృద్ధి అధికారి ఎన్ టి స్వామి,సర్పంచ్ లు,ఎంపిటిసిలు,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కుర్చీల బహూకరణ

విశాలాంధ్ర -కాళ్ళ: మండలంలో జువ్వల పాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు గా పని చేస్తున్న బి.ఆర్.ఎం.కె.స్వామి దివ్యాంగులకు వారి తండ్రి కీ.శే.బొబ్బిలి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం కోపల్లె లోని భవిత కేంద్రానికి 4000 రూపాయల విలువైన 6 కుర్చీలు బహుకరించారు. స్వామిని తోటి ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఈ కోఆర్డినేటర్ ఎం.ఎస్. శ్రీమన్నారా యణ, కోఆర్డినేటర్ టి.శ్రీనివాస్, ఇంచార్జ్ ఎచ్.ఎం సుభాషిణి, యూటిఎఫ్ కార్యదర్శి జి. రామకృష్ణంరాజు, సిబ్బంది, ఎ.. సునీత, ఫిజియోథెరపిస్ట్ రమ్య దీపిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్రంలో యూత్ పార్లమెంట్

విశాలాంధ్ర- ఏలూరు : యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ కేంద్ర ఆధ్వర్యంలో మంగళ వారం సర్ సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంటు కార్యక్రమం జరిగింది. ఈ సంవత్సరం జి20 దేశాల సమ్మిట్‌కు భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వసుదైక కుటుంబం అనే నినాదంతో ఒక భూమి ఒక కుటుంబం ఒక భవిష్యత్తు అనే అంశాలతో ఈ నైబర్హుడ్ యూత్ పార్లమెంటు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గిరిబాబు మాట్లాడుతూ చిరు ధాన్యాలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయని తద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని వీటిని పండించడంలో కృత్రిమ ఎరువుల వాడకం ఉండదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి పాల్గొని మాట్లాడుతూ యువతలో సృజనాత్మక శక్తి కూడా పెరుగుతుందన్నారు. యువత వారు వారి లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మాట్లాడుతూ దేశానికి యువత వెన్నెముక అని యువత పటిష్టంగా దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి దూలం కిషోర్ మాట్లాడుతూ మన జిల్లాలో రెండు చోట్ల ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఒకటి ఈరోజు సర్ సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఏలూరులో రెండవది ఏలూరు జిల్లా నరసాపురం స్వర్ణాంధ్ర కళాశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెట్ వెల్ సీఈవో మెహెర్ రాజ్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మధుభూషణ్ రావు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గిరిబాబు, సర్ సీఆర్ రెడ్డి కళాశాల కరస్పాండెంట్ జాస్తి మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యను అభ్యసించాలి

విశాల్లాంధ్ర -భీమవరంటౌన్ : ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించా లని, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం సీఎస్ఎన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి సివిల్స్‌కు వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకోవాల న్నారు. సివిల్స్ వైపు అడుగులు వేస్తే ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుంద న్నారు. చదువుకునే విద్యార్థులకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని, ఎన్నో ఉద్యోగాలు నేటి యువత కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల, కళాశాల ప్రిన్సిపాల్స్ సకుమళ్ళ సత్యనారాయణ, ఎండి సలీంఖాన్, వడుపు గోపి, వైసీపీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, మావుళ్ళమ్మ దేవస్థానం చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, బొమ్మదేవర ప్రభాకర్, గెద్దం భాస్కరరావు, బొక్కా గోపి, చెల్లబోయిన సూర్య ప్రకాష్, ఎమ్మెస్సార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమం కోసమే డ్వాక్రా ఆసరా పథకం

- నాలుగు కోట్ల 68 లక్షల రూపాయల చెక్కులు అందజేత

విశాలాంధ్ర - గణపవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళల సంక్షేమానికి కృషి చేసిన జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. మంగళవారం గణపవరం మండలం వరదరాజపురం కెవిపి కళ్యాణ మండపంలోని జరిగిన వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో గణపవరం, సరిపల్లి, కొత్తపల్లి, వరదరాజపురం, అర్ధవరం, వెలగపల్లి, కొమ్మర, వల్లూరు,వాకపల్లి 9 గ్రామాలకు సంబంధించి 579 స్వయం సహాయ సంఘాలకు గాను 3వ విడత నగదు రూ. 4కోట్ల 68 లక్షల 74 వేల 968 రూపాయలు చెక్కులను డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం స్వయం సహాయక పొదుపు సంఘాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును, కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గణపవరం సరిపల్లె సర్పంచులు మూరా అలంకారం చనుమూరి లక్ష్మీ భవాని, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి ,ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్ధవరం రాము) తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు చేస్తూ చట్టం చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక సంస్థల్లో బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో చట్టం తీసుకురావాలని బీసీ చైతన్య సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొయ్యలగూడెంలో బీసీ సంఘం కార్యాలయం వద్ద బీసీ నాయకులు ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలగల దుర్గారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మండల వ్యవస్థలు తీసుకువచ్చి బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలని ఆశయంతో మురళీధరన్ కమిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు. కొన్ని సామాజిక వర్గాల వారు కోర్టులను ఆశ్రయించడంతో అది అమలులో లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో దాడిచర్ల సోమేశ్వరరావు, సురవరపు గోపాలరాజు, శెట్టి శ్రీనివాసరావు, ముప్ప వెంకటేశ్వరరావు, పట్టపగలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తి, శ్రద్ధలతో శ్రీ రావులమ్మ తల్లి అమ్మవారి తీర్థం

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలోని గంగలకుర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రావులమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు గత వారం రోజుల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి జాతర కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ ఎ చైతన్య కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వంగా రంగారావు మరియు కుమారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఈ జాతరకు స్థానికులే కాక వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మ వారి కృపకు పాత్రులవుతున్నారని అన్నారు. మంగళవారం తీర్థంనకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి, అమ్మ వారి ఆశీస్సులు పొందారు.

ఓపెన్ స్కూల్, ఎస్ఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-భీమవరం: ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్, ఎస్ఎస్ సి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. కృష్ణవేణి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్, ఎస్ఎస్ సి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టరు కార్యాలయంలో లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్, ఎస్.ఎస్.సి. పరీక్షల నిర్వహణలో మాస్ కాపీయింగ్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఏప్రిల్, 3 వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ , ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్ సి పరీక్ష మధ్యాహ్నం గం.2.30 నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షకు,ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి పరీక్షలకు మధ్యాహ్నం 2.30 నిల తరవాత పరీక్షా కేంద్రంలోకి అనుమతించరన్నారు. పరీక్ష హాల్లోకి 45 నిమిషాలు ముందు నుండే అనుమతించడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు.ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణ అంతా సిసి టీవీలతో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఏవీ సుబ్బరాజు, జిల్లా విద్యా శాఖాధికారి ఆర్. వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ,తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చిన్నారుల చేయూత

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: చిన్నారులు పెద్ద మనసుతో వృద్ధాశ్రమాలకు చేయూత నిచ్చిన సంఘటన నూజివీడు మండలం తుక్కులూరు జేబీఎల్ హోమ్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పట్టణం లోని కుమార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెల్పింగ్ హాండ్స్ చిన్నారులు తమ ప్యాకెట్ మనీతో వృద్ధాశ్రమానికి 50 కిలోల బియ్యం, 15 కిలోల కందిపప్పు, 200 బిస్కెట్ ప్యాకెట్లు , అరటి ఆపిల్ పండ్లను అందజేశారు. వితరణ పట్ల జేబీఎల్ నిర్వాహకులు చిన్నారులకు అభినందనలు తెలిపారు.

నేడు కుక్కునూరు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర -కుక్కునూరు : కుక్కునూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 29 వ తేదీ గురువారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చేబ్రోలు గీతావాణి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

బీజేపీ కన్వీనర్‌గా విక్రమ్ కిషోర్

విశాలాంధ్ర - లింగపాలెం : చింతలపూడి నియోజకవర్గ బిజెపి కన్వీనర్‌గా చవటపల్లి విక్రమ్ కిషోర్‌ను నియమిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఆదేశాలిచ్చారు. గతంలో విక్రమ్‌కిషోర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేశారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయగల నాయకునిగా గుర్తించి ఈయనకు కన్వీనర్ పదవి ఇచ్చినట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈయన నియామకంతో నియోజకవర్గ బిజెపి శ్రేణులలో ఆనందం నెలకొంది.

ఏప్రిల్ 24 వరకు గాలి కుంటువ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-ఏలూరు: జాతీయ పశువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న ఆవు, గేదె జాతి పశువులన్నింటికి ఏప్రిల్ 24వ తేదీ వరకు గాలికుంటువ్యాధి నిరోదక టీకాలు వేస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ జి. నెహ్రూబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన వ్యాక్సిన్, ఇతర లాజిస్టిక్స్ అన్ని జిల్లాస్థాయి నుండి క్షేత్రస్థాయి సిబ్బందికి సరఫరా చేశామన్నారు. ప్రతి పశువుల ఆసుపత్రిలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది టీమ్ గా ఏర్పడి మార్చి 25 నుండి పశువులకు గాలికుంటువ్యాధి నిరోధక టీకా కార్యక్రమం చేపట్టారన్నారు.

పోషక పదార్థాలతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - ఉండి: చిరుధాన్యాలతో కూడిన పోషక పదార్థాల వల్లనే మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని అంగన్వాడి ప్రాజెక్టు డైరెక్టర్ బి సుజాత రాణి అన్నారు. మంగళవారం ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలో పోషణ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రాజెక్టు డైరెక్టర్ సుజాత రాణి మాట్లాడుతూ పోషక పదార్థాలతోనే మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని విద్యార్థులందరూ పోషక పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పోషక పదార్థాలతో కూడిన ఆహారాన్ని అందిస్తుందని దీనివల్ల ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా ఉండటమే కాకుండా రక్తహీనత లోపాన్ని కూడా సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వాణి విజయరత్నం, ఏసిడిపిఓ కృష్ణకుమారి, అంగన్వాడి సూపర్వైజర్లు రత్నకుమారి, అనిల్ కుమారి, మేరీ, సుజాత, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రోత్సాహం అభినందనీయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో మరో మదర్‌థెరిసాగా పిలవబడే గంగిరెడ్ల మేఘాదేవి ఆపదలో ఉన్న వారికి రాజకీయ పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు చేయడమే కాకుండా ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారు ఉన్నత శిఖరాలను అధిరోహించి, మంచి ఉద్యోగ బాధ్యతలు చేపట్టే వరకు మేఘలాదేవి తన ప్రోత్సాహాన్ని విద్యార్థుల పట్ల అందించడం హర్షించదగ్గ విషయమని మెట్ట ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. కొయ్యలగూడెం పట్టణానికి చెందిన సయ్యద్ మొహిద్దిన్ కుమార్తె, సయ్యద్ రెహనా ప్రభుత్వ వైద్య అధికారినిగా బాధ్యతలు నిర్వర్తించడమే నిదర్శనమని పట్టణ ప్రజలు తెలుపుతున్నారు. సయ్యద్ రెహనా ప్రస్తుతం నిడదవోలు పట్టణంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలిగా విధులను నిర్వర్తిస్తున్నారు. తన కుమార్తె పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని, మేఘల దేవి ప్రోత్సాహంతో పట్టుదలతో తన కుమార్తె ప్రభుత్వ ఉద్యోగం పొందడం ఆనందదాయకంగా ఉందని ఆమె తండ్రి మొహిద్దిన్ తెలిపారు.

గర్భిణీల రక్త నిరోధకతకు సంపూర్ణ పోషణ పథకం

విశాలాంధ్ర-ముదినేపల్లి : గర్భిణీల్లో రక్తహీనత నిరోధించేందుకే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకమని ఎంపీపీ రామిశెట్టి సత్యనారా యణ పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గురజ గ్రామం కళ్యాణ మండపంలో సంపూర్ణ పోషక పదార్థాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతోనే గర్భిణీలు సరైన పోషక పదార్థాలు తీసుకోవడం లేదని అందరూ రక్తహీనత బారిన పడుతున్నారన్నారు. దీన్ని గుర్తించిన ప్రభు త్వం తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం అదనపు పోషకాలు అందిస్తున్నట్టు తెలిపారు. పప్పు, పాలు, గుడ్లతో అదనంగా మరో 6 రకాల పోషకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఆనంద్ బాబు, ఎంపీడీవో పి. మల్లేశ్వరి, వైస్ ఎంపీపీ రాచూరి రాధా గురజ, ముదినేపల్లి వైద్యాధికారులు సిహెచ్ స్వాతి, ఎన్. శ్వేత, ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు నాగమల్లేశ్వరి, ఝాన్సీ, కల్పవల్లి, అంగన్వాడి కార్యకర్తలు , మహిళలు పాల్గొన్నారు.

గేట్‌లో మెరిసిన ఏపీ నిట్ విద్యార్థులు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) పరీక్షా ఫలితాల్లో ఏపీ నిట్ విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులతో మెరిశారు. సంస్థలో ఆఖరి సంవత్సరం చదువుతున్న బొలిశెట్టి మణికంఠ సూడాల్ (సివిల్) 2, డి.సాయి వెంకట్ (బయో టెక్నాలజీ) 13, ఒరుగంటి రోహిత్ (ఈసీఈ) 21, లుబిహిత్ బీషేన్(సివిల్) 83, రామిరెడ్డి వెంకట సాయిరెడ్డి (బయో టెక్నాలజీ) 93వ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. గేట్ పరీక్షలో అద్భుత ప్రతిభను కనబరిచి మొత్తం 100 మంది అర్హత సాధించగా, వీరిలో 100లోపు ర్యాంకులను 5గురు, వెయ్యిలోపు ర్యాంకులను 20 మంది విద్యార్థులు పొందారు. విభాగాలవారీగా బయో టెక్నాలజీలో 8, సివిల్ లో 20, సీఎస్ఈలో 8, ఈఈఈలో 16 ఈసీఈలో 20, మెకానికల్ ఇంజనీరింగ్ లో 10, కెమికల్ ఇంజనీరింగ్ లో 9, ఎం.ఎం.ఈ లో 9 మంది చొప్పున ఉన్నారు. వీరిని డీన్ అకడమిక్ డాక్టర్ టి.కురుమయ్య మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యారులకు ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే , రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి అభినందనలు తెలియజేశారని చెప్పారు. ఎస్సి, ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ వినోత్ కుమార్ రాజా మాట్లాడుతూ సంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు 2018 నుంచి ఏటా ఉచిత గేట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ర్యాంకులు పొందినవారిని తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి సంస్థకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ జి.ఆర్.కె.శాస్త్రి, డాక్టర్ జీబి వీరేశ్ కుమార్ , డాక్టర్ ఎన్.జయరామ్, విభాగాధిపతులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ఎస్.భరణి ధరణ్, డాక్టర్ టి.జగన్ మోహనరావు, డాక్టర్ బాబురావు, డాక్టర్ సునీల్, డాక్టర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ఐ.ఎన్ .టి .ఎస్. ఓ ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-ఏలూరు: ఐ ఎన్ టి ఎస్ ఒ సంస్థ వారు నిర్వహించిన ఎంటీఎస్ఓ, జిటిఎస్ఓ ,ఎస్ టి ఎస్ ఓ ,ఎ టి ఎస్ ఓ ఫలితాలలో స్థానిక శాంతి నగర్ శ్రీ చైతన్య విద్యార్థులు 617 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 351 మంది విద్యార్థులు వివిధ బహుమతులతో విజయ దుందుభి మోగించారని ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి తెలిపారు. ఈ సందర్భంగా గ్రాండ్ ప్రైజ్ విజేతగా నిలిచిన చి. ఎం.డి అయాన్ లాప్ టాప్ బహుమతి పొందగా, ప్రథమ విజేతలు టి.సుష్మ (9 వతరగతి), చి. కెవిన్ అబ్రహం(5 వ తరగతి) ట్యాబ్ బహుమతిగా పొందినట్లు కే జే ఎస్ ఎస్ కిషోర్ ద్వితీయ బహుమతిని, ఎ. సాయి నిఖిల్ తృతీయ బహుమతి, కే ఏక్ నాథ్ వివేక్ నాల్గవ బహుమతిని, ఈశ్వర సాయి అఖిల్, ఎస్ ఎన్ కే సాయి ఐదవ బహుమతులతో పాటు 60 బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్స్ తో పాటు, ప్రశంసా పత్రాలను, 203 పైగా కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేసిన శ్రీచైతన్య విద్యాసంస్థల రీజనల్ ఇంచార్జ్ రామకృష్ణ, జోనల్ ఎకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్. ఉదయ భాస్కర్ , ఎకడమిక్ డీన్ జాల సంజీవ్ కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రవీణ్, ప్రైమరీ ఇన్‌చార్జి నరీనా తదితరులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

రైతు సంక్షేమానికి కట్టుబడి వున్నాం

విశాలాంధ్ర-టీ నరసాపురం: రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నట్లు కె జగ్గవరం సొసైటీ చైర్ పర్సన్ వాసిరెడ్డి మధు తెలిపారు. స్థానిక సంఘం ఆవరణలో సొసైటీ మహా జనసభ చైర్ పర్సన్ మధు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదవి చేపట్టిన తరువాత బందంచర్ల గ్రామంలో ఎరువుల గోడౌన్, ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్, రాజు పోతేపల్లి అడ్డ రోడ్డు లో పెట్రోల్ బంకును నిర్మించినట్లు తెలిపారు. భవిష్యత్తులో గృహ నిర్మాణానికి,కారు రుణాలు, రైతు నేస్తం,చిరు వ్యాపారులకు సైతం రుణాలు అందించనున్నట్లుగా ఆయన తెలిపారు. గుడ్లపల్లి గ్రామంలో ఆర్ బి కె గోడౌన్, అల్లం చర్ల రాజు పాలెం పంచాయతీలో ఎరువులు గోడౌన్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లుగా ఆయన తెలిపారు.అనంతరం ఇటీవల జిల్లా రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన మధును మాజీ సొసైటీ అధ్యక్షులు వెలిది కృష్ణ మూర్తి లను ఘనంగా సన్మానించారు.సంఘ సి ఇ ఒ తనగాల వీర వెంకయ్య సంఘం వార్షిక బడ్జెట్‌ను సభ ముందుంచారు.ఈ కార్యక్రమంలో పర్సన్ వెంకటేశ్వర రావు, బందంచర్ల సర్పంచ్ వెంకటేశ్వరరావు,వంటిపల్లి సుబ్రహ్మణ్య, వెలిది గంగాధర రావు,పలువురు రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - గణపవరం: విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థి 10 కి10 సాధించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కెరీర్ గైడ్ ఆర్గనైజర్ తాడేపల్లి మోహన్ రావు అన్నారు. మంగళ వారం గణపవరం జిల్లా పరిషత్ హై స్కూల్ ,విద్యా జ్యోతి మెరిట్ స్కూల్ సరిపల్లె, నందు మానవత సేవా సంస్థ తరుపున విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని అన్నారు .ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ ప్రశంసా పత్రాలు, మెమెంటోలు ఇంగ్లీష్ డిక్షనరీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం కె. రాంబాబు, విద్యా జ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ నాగేశ్వరరావు, మానవత కన్వీనర్ కాకర్ల వినాయక్,మానవత మండల అధ్యక్షులు వంకాయల రామారావు, సెక్రెటరీ బుద్ధారపు పుల్లయ్య ,కోశాధికారి పెరుమాళ్ళ ఆంజనేయులు, గంటా అన్నవరం, బొడ్డు శ్రీనివాసరావు, మానవత సభ్యులు పాల్గొన్నారు.

మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-గోకవరం: శ్రీ వేణుగోపాల వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు పిడుం సతీష్ కుమార్, ఆధ్వర్యంలో జిఎస్ఎల్ డెంటల్ ఆసుపత్రి వారు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో మంగళవారం రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రి బృందం సొసైటీ కార్యాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో కామిశెట్టి వీరభద్రరావు, మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షులు పిడుం సతీష్ కుమార్, ఆదేశాల మేరకు ఇంటర్నేషనల్ అకాడమీ ఎఫైర్స్ జిఎస్ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈవో ఎన్. గోవింద్ రాజ్ కుమార్, ఆధ్వర్యంలో, జిఎస్ఎల్ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని కామరాజుపేట గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ ఆసుపత్రి డాక్టర్ కె. దీపిక,మాదారపు కొండబాబు, జిఎస్ఎల్ ఆస్పత్రి సిబ్బంది, సొసైటీ అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

డివిజన్ స్థాయిలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-కాకినాడ: వయోవృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, తొలిదశలో కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు వీలుగా డివిజన్ స్థాయిలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ తెలిపారు. మంగళవారం ఆర్‌డీవో కార్యాలయ సమావేశ మందిరంలో తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007, వయోవృద్ధుల సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఆర్‌డీవో బీవీ రమణ మాట్లాడుతూ చాలా వరకు సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు అవకాశముంటుందని..అందువల్ల ఆర్‌డీవో కార్యాలయంలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో వివిధ శాఖల అధికారులు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు ఉంటారని, ఈ కేంద్రం ద్వారా వారంలో ఒకరోజు సేవలు అందించనున్నట్లు వివరించారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణరాజు మాట్లాడుతూ మనల్ని కని, పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులను బాగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్, 104 సేవలు, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు తదితరాలపై డీఎంహెచ్‌వో డా. ఆర్.రమేష్ వివరించారు. హెల్ప్‌ఏజ్ ఇండియా ప్రతినిధి పి.శ్యామ్‌కుమార్.. తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమచట్టంలోని వివిధ సెక్షన్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమం సందర్భంగా జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567 కరపత్రాన్ని అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం (పెద్దాపురం) ప్రెసిడెంట్ సూర్యనారాయణమూర్తి, డివిజనల్ ట్రిబ్యునల్ మెంబర్ ఆర్.రవిశంకర్ పట్నాయక్ తదితరులు హాజరయ్యారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసి నిర్వాసితులు గా తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు చల్ల వారి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు తెలిపారు. వెస్టన్ డెల్టా బోర్డ్ చైర్ పర్సన్ గంజి మాల దేవి సహకారం తో సజ్జల రామకృష్ణ రెడ్డిని కలిసి నిర్వాసితులకు వ్యక్తిగత పరిహారం ,ఇళ్ళ పరిహారం అందించాలని, గత ఏడాది వచ్చిన గోదావరి వరదల సమయంలో మునిగిన గ్రామాలు సైతం 41.15 కాంటూరు లో కలపకుండా కాంటూరు 45 లో ఉంచారని దానివల్ల నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాలనీ అధ్యక్షుడు గిల్ల వెంకటే శ్వర్లు, ఉపాధ్యక్షుడు పెరుమాళ్ నరసింహ రావు, యూత్ అధ్యక్షుడు బద్దె ప్రేమ్ కుమార్ , బ్రహ్మం, బండి.రాంబాబు తదితరులు ఉన్నారు.

జగన్మోహిని కేశవస్వామికి ఇత్తడి శేష వాహనం కానుక

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ర్యాలీ గ్రామంలోని వెలిసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈ ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆలయానికి వెళ్లే భక్తులకు స్వామి వారి దర్శనం ముందు పురుష రూపంలోను, వెనుక స్త్రీ రూపంలోను స్వామివారు దర్శనం ఇస్తారు. గర్భ ప్రవేశం కలిగిన 11వ శతాబ్దం నాటి అతి పురాతనమైన ఆలయం, ఈ ఆలయానికి పలు ప్రాంతాలనుండి వేలాదిగా భక్తులు తరలివస్తారు. శ్రీ జగన్మోహినీ కేశవ స్వామి వారి దేవస్థానంనకు హైదరాబాద్ వాస్తవ్యులు పాపన్న శర్మ, విమలా దంపతులు రూ.1,50,000 లతో శ్రీ స్వామి వారికి అద్దాల మండపం నిర్మించియున్నారు. మరియు దేవరపల్లి వాస్తవ్యులు కొంపెల్ల రాంబాబు, శైలజ దంపతులు రూ.70,000 విలువ గల 37 కేజీల ఇత్తడి శేష వాహనంను శ్రీ స్వామీ వారికి సమర్పించారు. ముందుగా సంప్రోక్షణ పూజ, హోమం, శాంతి కల్యాణం అనంతరం నూతన శేష వాహనంపై శ్రీ స్వామీ వారి ప్రదక్షణల అనంతరం, నూతన అద్దాల మండపం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా దాతలకు దేవస్థానం తరపున సత్కారం చేసి ధన్యవాదాలు ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ చైతన్య ధన్యవాదాలు తెలిపారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చాగల్లు: కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న డిల్లీలో కార్మిక-కర్షకుల పోరాట ప్రదర్శన జయప్రదం కోరుతూ డిమాండ్స్ పోస్టర్‌ను సిఐటియు, ఏపీ రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం చాగల్లు సిఐటియు కార్యాలయం వద్ద మంగళవారం ఆవిష్కరించారు. సీఐటీయూ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు,రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో మోడి ప్రభుత్వం కార్పోరేట్స్ గా అత్యంత ధనవంతులైన అధాని,అంబానీ వంటి వారి సేవలో మునిగి తేలుతున్నదని, రాజ్యాంగం ఇచ్చిన ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ అడిగిన వారిని జైలుకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు చాగల్లు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.ఆదమ్, కే.కే.దుర్గారావు, ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి సుబ్బారావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కంకటాల బుద్ధుడు, బేవరేజ్ హమాలీ చాగల్లు డిపో అధ్యక్షులు చింతలపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి బోలిపో రమేష్, దొంగ నారాయణమూర్తి, బి లక్ష్మీనారాయణ, వీరవెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌ను బాధ్యతగా చూడండి

విశాలాంధ్ర -ఉండి: హెల్మెట్ ను బరువుగా కాకుండా బాధ్యతగా చూసుకోవాలని ఉండి ఎస్ఐ కె. గంగాధర్ రావు వాహనదారులకు సూచించారు. మంగళవారం ఉండి మెయిన్ సెంటర్లో నిర్వహించిన హెల్మెట్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ను బరువుగా కాకుండా బాధ్యతగా చూసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలు వాడే యువతలో సుమారు 72 శాతం మంది హెల్మెట్ వాడకుండా భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రయాణించడం మూలంగానే మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఒ. శ్రీనివాస్, కె.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.